**GOVT DEGREE COLLEGE MARIPEDA MAHABUBABAD DIST**

**KAKATIYA UNIVERSITY**

2022-23 (A.Y)

# మన ఊరు _ మన చరిత్ర

గ్రామం : గుండెపూడి

మండలం : మరిపెడ

జిల్లా : మహబూబాబాద్

రాష్ట్రం : తెలంగాణ

SUPERVISOR:

| S.NO | NAME OF THE STUDENT | FATHER NAME | COURSE | H.T. No | VILLAGE |
|---|---|---|---|---|---|
| 01 | | | BZC-III | 470213004 | GUNDEPUDI |
| 02 | BAIRAJU SAI KUMAR | | BSC-III | 470213001 | GUNDEPUDI |
| 03 | BANDA VIJAY | | BSC-III | 470213002 | GUNDEPUDI |
| 04 | BODA SONIYA | | BZC -III | 470213008 | GUNDEPUDI |
| 05 | EDELLI VENKATA NARSIMHA | | BCOM-III | 470212003 | GUNDEPUDI |

పర్య వేక్షణ అధికారి

# భౌగోళిక నైసర్గిక స్వరూపం

లోకాలిటి పేరు : గుండెపూడి

మండలం : మరిపెడ

జిల్లా : మహబూబబాద్

రాష్ట్రం : తెలంగాణ

అసెంబ్లీ : డోర్నకల్ నియోజకవర్గం

ఎంపి : మాలోత్ కవిత (మహబూబబాద్ నియోజకవర్గం)

**మరిపెడ (7km), ఉగ్గంపల్లి (5km), పెద్ద నాగారం (7km)**

**జిన్యా తండా (5KM) బావోజి తండా (8KM)**

- తూర్పు :- మరిపెడ (మండలం)
- పడమర :- దంతాలపల్లి (మండలం)
- ఉత్తరం :- చిన్న గూడూరు (మండలం)
- దక్షిణం :- నూతనకల్ (మండలం)
- 2011 జనాభా లెక్కల ప్రకారరం మొత్తం జనాభా:

జల వనరులు:

గుండెపూడికి ఉన్న ముఖ్యమైన జలవనరులు చెరువు ఇది దాదాపుగా75 ఎకరాలలో విస్తరించి వుంది  ఒకానోకప్పుడు  ఇంక పెద్దగా వుండేది కాని కాలక్రమేణ ఆక్రమణకు గురి అవ్వడం జరిగింది.

కుంటలు:-

దాదాపు 7 కుంటలు వునాన్నాయి.మాల కుంట, ఊళ్ళు కుంట, కొత్త కుంట, దీర్షణల కుంట, బూరు   కుంట, సాగల వారి కుంట, మొండి కుంట ఈ కుంటలలో దీర్షణల కుంట నాదాపుగా అక్రమణకు గురి అయింది.మిగిలిన కుంటలు ప్రస్తుతానికి బాగానే వున్నాయి.

వాగులు:

వాగులలో కుమ్మరి వాగు, చక్రులవాగు, ముగలి వాగు మాన్యపు వాగు వుండేవి. ఈ వాగులలో నీరు చెరువులలో కలిసేవి కాని ఇప్పుడు అంత ఉపయోగంలో లేవు. శ్రీరామే మిషన్ కాకతీయ ద్వార చాల వరకు కుంటలు, చెరువులు నీరు సమృద్ధిగా ఉంటున్నాయి. వీటిని రైతులు చాలసాగర్ కాలువ వరకు   వినియోగించుకుంటున్నారు.

గుట్టలు:

గుండెపూడిలో కోతుల గుట్ట, బూరుగుట్టలు, మాల గుట్టలు, కోటగుట్టలు, బోరుబపని గుట్టలు వున్నాయి. ఈ గుంటలకి అనుకోని గుంటల మీద 'ఉన్న భూమికి ఏమి పట్టాలు లేవు. ఎన్నో తరాల నుండి వ్యవసాయం చేస్తూన్న వారే వాటిపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయానికి యోగ్యమైన భూమి ఎక్కువగా ఉండటం విశేషం.

చారిత్రక అంశాలు:-

గ్రామం ఎప్పుడు ఏర్పడింది అనడానికి స్పష్టమైన ఆధారాలు లేవు కాలిని దాదాపు 150 ఏండ్లకు పైగా చరిత్ర ఉన్నట్లు తెలుస్తూంది. బహుగ గుండ్లు, గుట్టలు 'అండబట్టి గుండ్లపురం అని, కాలక్రమేణ అదే గుండెపుడిగా మారినది అని అభిప్రాయింవుంది.

ఆలయాలు :-

మా ఊరిలో

1. రామ ఆలయం

2 . మల్లన్న గుడి

3. గంగ గుడి

4. కంఠమహేశ్వరుడి గుడి

5. అంజనేయస్వామి ఆలయం

6. సవర్ణ లచ్చమ్మ గుడి

7. ముత్యాలమ్మ గుడి

❖ రామాలయంకి తోరణం అనాటి నిజాం నవాబులు కట్టించారు.హిందూ, ముస్లీమ్, క్రైస్తవ చిహ్నాలు కనిపిస్తారు.ఇది మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచున్నాయి.

❖ కోట గుట్టపై వెలసిన మల్లన్న దేవాలయం ఇప్పుడు పాడైపోయింది . కేవలం గుడి మాత్రమే వుంది. కానీ విగ్రహాలు లేవు. ఇది నరసింహ స్వామిఆలయం, వైష్ణవ ఆలయంగా ఆధారాలు వున్నాయి. పది విష్ణు అవతారాలు చెక్కి ఉన్న ప్రతిమలు, అ ద్వజస్థం 'ఉన్న బుద్ధుడి ప్రతిమ, అన్ని వైష్ణవ ఆలయపు ఆధారాలు వున్నాయి. గుడి పూర్తిగా రాయితో కట్టబడి ఉండటం విశేషం మరియు రాయి - ద్వజ స్థంభం ఎలాంటి ఆదారం లేకుండ పూర్తిగా రాయపైనా ఉండటం, స్థంభం క్రింద కూడా పూర్తిగ ఆనకుండ ఉండటం, ఎన్ని గాలులు, తుపానులు వచ్చిన కూడ అది అలాగే నిలబడి వుంటుంది.





**శ్రీ లక్ష్మి నరసింహ సమేత సీతారామ చంద్ర స్వామి దేవాలస్థలపురాణం:-**

దాదాపు 130 సం॥ ల క్రితం ఈ గ్రామ దోరవారైన నూకల వెంకటనరసింహరెడ్డి గారు ప్రతి సం॥ . భద్రాచలం స్వామి వారి కల్యాణానికి వెళ్తూ, స్వామి వారిని ఆరాదిస్తూ ఉండగా ఒకరోజు భద్రగిరీశుడైన శ్రీరామ చంద్రుడు దోరవారికి స్వప్నంలో సాక్షాత్కరించి నీ భక్తికి మెచ్చాను.

ఈ క్షేత్రంలో మాదిరిగానే (స్వామివారి తొడ మీద అమ్మవారు కుర్చోని ఉండటం) ఈ గ్రామానికి పడమర దిక్కున గల గుట్టలో నా విగ్రహులు ఉన్నాయి. ఆ విగ్రహాలను తెచ్చి నా గుడి కట్టించమని స్వామి వారు వారితో చెప్పి అదృశ్యమవ్వగా ఆ 'వేంటనే స్వప్నంలో నుండి మేల్కొన్న దోరవారు భక్తి, శ్రద్ధలతో వెళ్ళి స్వామి వారు చెప్పిన ప్రదేశములో వెతుకగా అక్కడ శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ స్వామి మూలవిరాట్ విగ్రహలు లభించగా అత్యంత ఆనందముతో అన్ని హంగులతో స్వామి వారి ఆదేశానుసారము గుండెపూడి గ్రామంలో ఈ ఆలయ నిర్మాణం చేయటం జరిగింది. స్వామి వారి మహాత్యం అనాడూ ఈ నోట ఆ నోట విని నిజాం నవాబులు కూడ దర్శించుకోని, కోంత భూమిని దానం ఇవ్వడం కూడ జరిగింది. సీతరాముల విగ్రహంగా, అమ్మవారు రాముల వారి తొడల మిద కుర్చోని వుంటుంది. విగ్రహం పంచలోహంతో తయారు చేయబడింది.

**ఆలయ విశిష్టత :-**

దేశంలోనే ఉత్తరాయణంలో ఒకసారి, దక్షిణాయనంలో ఒకసారి సూర్య కిరణాలు స్వామి వారి మీద పడటం ఈ క్షేత్రంలో తప్ప ఎక్కడా చూడలేము. దసరా సమయంలో 11

రోజులు రథ సప్తమి సమయంలో 11 రోజులు స్వామి వారి మీద సూర్య కిరణాలు పడటం జరుగుతుంది. దానిని చూడటం కోసం భక్తులు ఎంతో ఆసక్తిని చూపిస్తారు. నవగ్రహాల విగ్రహాలు - సహజంగా నీరు ఉబికే కోనేరు ఆలయ విశేషాలు. అంజనేయ స్వామి గుడి చాల పూర్వం నుండే 'ఉన్నట్టు చెప్తుంటారు. కంఠ మహేశ్వరుడి గుడి, గంగ గుడి మొ ॥ ఈ మధ్య కాలంలో కట్టించారు. ప్రతి రెండు సం॥ లకి ఒకసారి గంగ మరియు కంఠమహేశ్వరుడి జాతర జరుగుగుతుంది. ఇవి కులానికి సంబందించినది అవ్వడం వలన ఊరి మూలాలు 'ఉన్న ప్రతి గోల్లవారు గంగ జాతరకు, గౌండ్ల వారు కంఠమహేశ్వరుడి జాతరకు వస్తారు. తమ కోరికలను మొక్కులను చెల్లిస్తారు. ముత్యాలమ్మ జాతర ప్రతి యేట జరుగుతుంది. షెడ్యుల్డ్ కులానికి చెందిన వారు తమ కులదైవం స్వర్ణ లచ్చమ్మ జాతరను రెండు సం॥ లకి ఒకసారి జరుపుకుంటారు. గుండెపూడి గ్రామ ప్రజల జీవన విధానం కలిసి మెలసి వుంటుంది. జీవనవిధానంలో అంతా పల్లెటూరితనం కనపడుతుంది. వేషధారణ, భాష అన్ని వృత్తుల వారు ఉండటం వారి మధ్య సంబంధాలు చాలా ఆకట్టుకునేల ఉన్నాయి.

**ఆర్థిక అంశాలు :**

అంత వర్షధార ప్రాంతం అవ్వడం వలన దాదాపు అన్ని వర్షదార పంటలు ఎక్కువగా పండించేవారు. వాణిజ్య పంటలలో ప్రత్తి ముఖ్యమైనది. చెరువుకు దగ్గర ఉన్న భుముల్లో వరి పండించేవారు. సిరిదాన్యలు కందులు, బొబ్బర్లు, పెసరలు, జొన్న , రాగులు మరియు వేరుగనగలు కూడ పండించేవారు. గ్రామం పెద్దదిగా ఉండటం వలన అన్ని వృత్తుల వారు ఉండేవారు. ప్రధాన వృత్తి వ్యవసాయం, కుమ్మరి వారు కుండలు, సాలెవారు నెయ్యడం, వడ్రంగి వారు చెక్కపని, కంసాలి వారి బంగారం పని, షెడ్యూల్డ్ కులాల వారు చెప్పులు కుట్టడం, గోల్లవారు గోర్రెలు కాయడం, గౌండ్ల వారు కల్లు గీత ఇలా వృత్తులకు ప్రాధాన్యత ఇచ్చేవారు కుల వృత్తులు ఇంకా చేస్తూన్నారు. కాని ఆధునిక పరికరాలు అందుబాటులో ఉండటం వలన మగ్గం పని పూర్తిగ అంతరించింది. ఒకప్పుడు విద్యుత్ సౌకర్యం లేని కాలంలో ఎక్కువగా మోట బావులు ఉండేవి. అదికూడ బాగా దనికులైన వారి వ్యవసాయ భూములు వుండేవి. గోర్రెలు, బర్రెలు, కోళ్ళ పెంపకం చాల ఎక్కువగా ఉండటం, పశువులు ప్రతి ఇంట్లో ఉండేవి. ఆధునిక సౌకర్యాలు తక్కువగా వుండటం వలన పశు సంపద చాలా తగ్గింది. పాఠశాలలో విద్యుత్ సౌకర్యం 5 సం॥ క్రితం వచ్చింది. విధ్యుత్ 'ఉండటం వలన

కంప్యూటర్లు, మెబైల్ అవగాహన లభించింది. వీధి దీపాలు ఈ మధ్య కాలంలో ఊరిలో మనం చూడగలం. తోటలు ఊరిలో భూస్వాములు ఉండటం వలన, వారు మామిడి, నిమ్మ తోటలు వేయడం మనం చూడగలం. తాటి చెట్లకు ప్రత్యకంగా ఒక స్థలంలో తాడి చెట్లను పెంచడం జరిగింది. దానిని తాళ్లు అని వాడకం లో వాడుతారు. దాదాపు కల్లు ఇక్కడె నుండే సరఫరా అవుతుంది. ఈత చెట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాన్ని ఈదులు అని ఈత కల్లు గీయడం మనం చూస్తాం కాని కోతులు ఎక్కువ అవ్వడం వలన మామిడి తోటలను నరికివేసి వవసాయ భూమిగా మార్చడం, తాళ్ళను ,ఈదులను దాదాపుగా నరికివేసి పోడు భూములుగా మార్చడం మనం చూడగలం. గ్రామంలో వ్యాపారానికి అంత ప్రాముఖ్యత లేదు కేవలం పంట కొనడానికి దుఖనాలు, బట్టల తప్పు ఎక్కువగా చెప్పుకో దగ్గ వ్యాపారాలు లేవు.

ఈ మధ్య యువకులు కోళ్ళ ఫారలు, డైయిరీల ఎండకాలం ఈత కోట్టటం, పిల్లల ఆట సర్కస్లు కూడా బాగ మొదలుపెడుతున్నారు. అనవాలకు గ్రామం ప్రాధాన్యత ఇస్తారు.కొట్టడం, సెలవుల్లో ఆటలు, పాటలకు కొదువే లేదు.,జరిగేవి. జీవన విధానంలో చాలా ఒకప్పుడు పల్లెటూరు ఇప్పుడు మనం చూడగలం. సెల్ఫోన్ లేని ఇల్లు కనబడవు. ఇల్లు, గోడ T.V. లేని గుడిసెలు ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు దాబాలు వచ్చాయి.కులవృత్తులు తగ్గాయి. కొంచెం చదువుకున్నవాడు బ్రదతకడం కోసం పట్టణాలకి వలస వెళ్ళడం. చదువురాని వాళ్లు ఉన్న వ్యవసాయ భూమిని చూసుకోవడం, మట్టి రోడ్లలో వర్షం వస్తే, బురదగా ఉండే రోడ్డు ఇప్పుడు. సి.సి. రోడ్ల ప్రతి వీధికి విస్తరించాయి. ఒకప్పుడు చదువు ప్రాముక్యత. లేదు ఇప్పుడు చదవించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు ఉన్న మూఢ నమ్మకాల్లో కొంత శాస్త్రయుక్తంగా ఆలో చిస్తున్నారు. తల్లిదండ్రులు ఆసక్తి కొంత మార్పు వచ్చింది. కూళీ రేటు పెరగడం పని దొరకడం వలన ఉన్న కొంతలో గొప్పగా జీవిస్తున్నారు త్రాగు నీటి కోసం బావులు, బోర్ ల కోసం దూరం వెళ్లి నీటిని తెచ్చుకోవడం నుండి ఇంటింటికి నల్ల, మినరల్ వాటర్ కూడా అందుబాటులోకి వచ్చింది. ఆరు బయటనే మల మూత్ర విసర్జనలు జరిగేవి. కాని ఇప్పుడు ప్రతి ఇంట్లో మరుగు దొడ్లు వచ్చాయి.ఒకప్పుడు విద్యుత్ సౌకర్యం లేక దీపాలతో నడిపించేవారు. ఇప్పుడు విద్యుత్ అందుబాటులో ఉంది. వీది దీపాలు వచ్చాయి.

**సామాజిక అంశాలు:**

గ్రామంలో దాదాపుగా అన్ని కులాల వారు ఉన్నారు. గొల్ల కుమ్మరి, గౌడ, ముదిరాజులు, కంసాలి, సాకలి, వడ్రంగి, షెడ్యూల్డ్ ట్రైబుల్స్, షెడ్యూల్డ్ కులాల వారు, అన్ని కెట్ గిరి వాళ్ళు ఉన్నారు. ఇప్పటికి దొరలను దొర అని అన్ని కులాల వారు కలిసి జీవనం సాగి స్తున్నారు. ఒకప్పుడు షెడ్యూల్డ్ తెగలవారు మరియు షెడ్యూల్డ్, కులాల ఒక ప్రక్కమిగిలిన, కులాల వారు ఒక ప్రక్క వెనుకబడిన తరగతులు ఒక ప్రక్కన, మిగిలిన వారు మరో ప్రక్క అన్నట్టుగా ఉండేది. కాని కాలక్రమేగా ఊరు విసరిస్తున్నదున ఇప్పుడు, ఇండ్లు కలిసిపోయాయి. కాని గూడెం, తండా, కాపు బజార్, పులుసు బజార్, వడ్ల వాళ్ళ అని వాడుతునే ఉన్నారు.

ఎక్కువ కులస్థులు తక్కువ కులం వారి ఇండ్ల వైపు కొట్టుకోవడానికి ఇష్టపడరు తక్కువ కులస్తులు, ఎక్కువ కులస్తుల ఇండ్ల వైపు కొట్టే ఆలోచన కూడా చేయరు అందరూ తమ వరుసలతో ఏ కులం వారైన వేరే కులస్తులను బాబాయి పిన్ని అని పిలుస్తు ఉంటారు. బావ అక్క, మావ , అల్లుడు పిలుచుకోవడం.సరదాగా మాట్లడం కూడా మనం చూస్తాం. కులాల గోడవలు ఎప్పుడు జరగలేదు అని వారి మధ్య అనుబంధాలు చూస్తే అర్థమవుతుంది. ఒకప్పుడు షెడ్యూల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ తెగల వారికి బాగా గోడవలు జరిగేవి . కాని ఇప్పుడు లేవు. చనిపోయిన వెళ్లి ఏ కులంలో వ్యక్తి చనిపోయిన వెళ్లి చూసి -రావడం, రోజు కకూడేయడం. పాడె మోయడం చేస్తుంటారు శవాన్ని చూసిందాకా ఎవ్వరు కూడా పనికి వెళ్ళరు. మనిషికి తోచిన సహాయం చేస్తుంటారు. ఇంటి వారిని ఓదార్చడానికి అన్నం వడ్డించి చేస్తుంటారు. కులాంతర వివాహాలు ఇంకా జరగ నప్పటికి కులాల మధ బాగానే సత్సంబంధాలు మంచిగానే ఉండేవి.పండుగలలో తీజ్, పీర్ల పండుగ కూడ జరుగులతాయి. గ్రామంలో **తెలంగాణ** రాక ముందు నుండి కూడ బతుకమ్మ ఆర్భాటంగా జరుపుకునే పండుగ. కోలాటం, ముగ్గులపోటీ ఆడపడుచులకు చాలా పోటీలు రోజులు జరుపుతారు. శ్రీ రామ నవమి పండుగ చాలా బాగా జరుగుతుంది. పవళింపు సేవ, తిర్నాలు, ఊరేగింపు, రథం లాగటం అని బాగా జరుపుతారు. జాతరకు ఎక్కడ ఉన్న ఊరికి అందరు వస్తుంటారు. బంధువులను పిలిచి చాలా ఘనంగా జరుపుకుంటారు. * కంతమహేశ్వరుడు జాతర కూడా బాగా జరుపుకుంటారు. అని గౌడ కులం వారిదే అయిన అందరు జరుపుకుంటారు త్యాగా ఇప్పటికి ఊరిలో ప్రతి కులం వారిని త్యాగం అడిగే వారు

ఉంటారు ఉదా:ముదిరాజులను త్యాగం అడగడానికి కాకి పడగల వారు ప్రతి రెండు సం|| కి వచ్చి పఠం వేసి కథ చెప్తారు అడగడానికిమరియు కాప వాళ్ళని పిచ్చకుంట్ల వస్తుంటారు ముస్లిం జనాభ తక్కువ కాని పిరీల బాగా జరుపుతారు. అందరు హాజరవుతారు. రంజాన్, బక్రీదు బక్రీదు పండగలకు సేమియాలు చేసి మతాల వారికి తమె దగ్గరగా ఉన్నవారికి పంచు-తారు. క్రైస్తవ మతాన్ని అవలంభించే వారు ఎక్కువే రెండు చర్చీలు ఉన్నాయి. క్రిస్మస్ కి అందరి పజలకు భోజనాలు పెట్టడం. బట్టలు పెట్టడం. చేస్తుంటారు మతం ఎప్పుడు సమసైగా లేని గ్రామం అని తమ విశ్వాసన్ని ఆచరిస్తూ, అల ఇతరుల విశ్వాసాన్ని గౌరవిస్తారు. అక్షరాస్యత ఊరిలో సగానికంటే చాలా తక్కువ 47.3% మత్రమే వుంది.

ఊరిలో ఒకస్తు మత్రమే స్త్రీలు చదువుకొని ఉన్నారు. ఊరి పక్క తండ ప్రాథమిక పాఠశాల • ప్రైవేటు ప్రాథమిక పాఠశాల మరియు ఒకటి ఉన్నత పాఠశాల ఉన్నాయి. తమ ఆర్థిక స్థోమత సరిపోక పై చదువులను చదివించ లేక తమకు నచ్చిన వృత్తిలోని యువకులు స్తిరపడిపోతున్నారు.

గతంలో చదివిన వారు తమకు సరైనా జీతం రాని ప్రైవేటు సంస్థల్లో చేస్తు ఉండటం వలన ఎంత చదివినా ఉద్యోగాలు రావు అని వాళ్ళు విద్యకు ఇచ్చే ప్రాధన్యత తక్కువే. కేవలం నలుగురు, అయిదుగురు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగ చేస్తుండటం, ఇక్కడి నిరుద్యోగత ని మనం అర్థం చేసుకోవచ్చు. తెలంగాణా ప్రభావం మీద ప్రతి సమ్మెలో, ధర్నల తెలంగాణా ఉద్యమం కోసం జరిగిన పోరాటంలో ప్రభావం ఈ ఊరి నుండి కూడా ఉంది. సకలజనుల సమ్మెలో ఊరి నాయకులు మద్దతు తెలిపారు. తెలంగాణా రావడం పై అంటే అందరు ఇక్కడ ఉన్న ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. జై తెలంగాణ అంత ఆనందాన్ని క్రోవోత్తిల పెట్టుకొని రాత్రిపూట ఊరు దదరిల్లిపోయింది నినాదాలతో ప్రజల వ్యక్తం చేశారు.